## తెలంగాణ చైతన్యానికి, పోరాటానికి చాకలి ఐలమ్మ ప్రతీక

### కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో




# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 27 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


# గణేష్ నిమజ్జనానికి ఆంక్షలు విధిస్తారా..?

- శోభాయాత్రను కుదించడానికి మీరెవరు..?
- నిమజ్జన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం విఫలం
- భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదు
- భక్తుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం

: బిజెపిజాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్




కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః '' తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథులను నిమజ్జనానికి తరలించేందుకు భక్తజనులు సిద్ధమవుతుంటే.. లేని పోని ఆంక్షలు విధిస్తారా..? గణేష్ శోభాయాత్రను కుదించాలని హుకూం జారీ చేయడానికి మీరెవరు..? ప్రతి ఏటా జరిగిన మాదిరిగానే నగరంలోని అన్ని వినాయక విగ్రహాలు టవర్ సర్కిల్ నుంచే శోభాయాత్ర జరుపుతూ నిమజ్జనానికి తరలుతాయి... దీనికి ఎవర అడ్డు పడతారో చూస్తా... నేను అక్కడే కూర్చుంటా... మీ బెదిరింపులకు భయపడి పండుగలు జరుపుకునే దుస్థితిలో హిందూ సమాజం లేదు.. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది'' అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్దకు వెళ్లిన అధికారులు, ప్రతి ఏటా నిర్వహించునట్లుగా కాకుండా టవర్ సర్కిల్‌కు వెళ్లకుండా నేరుగా నిమజ్జనానికి తరలించాలని మండపాల నిర్వాహకులతో పేర్కొన్న దానికి బండి పై విధంగా స్పందించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ సహా స్థానిక కార్పొరేటర్లతో కలిసి బండి సంజయ్ వినాయక శోభాయాత్ర జరిగే టవర్ సర్కిల్ ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. బుధవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, కరెంట్ వైర్లు తొలగించకపోవడం, నిమజ్జన ఏర్పాట్లు చేయకపోవడాన్ని గమనించిన బండి సంజయ్ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రేపు నిమజ్జనం జరగబోతుంటే ఇప్పుడు తూతూ మంత్రంగా సిమెంట్ పనులు చేస్తుండటమేంటని మండిపడ్డారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. మరి కొద్ది గంటల్లో గణేష్ నిమజ్జనం ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు ఏర్పాట్లే పూర్తి చేయలేదని, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. తూతూ మంత్రంగా సమీక్షలతోనే అధికారులు సరిపెట్టారని, భక్తులకు సౌకర్యాల కల్పనలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పట్టీపట్టనట్లు వ్యవహరిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని, ఇలాగే ఉంటే భక్తుల ఆగ్రహావేశాలకు గురికాకతప్పదని హెచ్చరించారు. ప్రతి ఏటా గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నామని, కానీ ఈ ఏడాది అధికారులు ఏర్పాట్లను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా రివ్యూలు పెడుతూ. గణనాథులను టవర్ సర్కిల్ కు తీసుకురావొద్దు.. నేరుగా నిమజ్జనానికి తీసుకెళ్లాలంటూ అన్ని వార్డులకు పోయి అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అన్ని విగ్రహాల శోభాయాత్ర టవర్ సర్కిల్ నుంచే కొనసాగుతుందని, ఇక్కడి నుండే నిమజ్జనానికి వెళతామని, ఎవరు ఆపుతారో తేల్చుకుంటామని వ్యాఖ్యానించారు.

## కెటిఆర్ పర్యటనకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### కలెక్టర్ బదావత్ సంతోష్



6 లో

# కాంగ్రెస్ బూటకపు హామీలను ప్రజలు నమ్మొద్దు

## అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ చెప్పే బూటకపు హామీలను ప్రజలు నమ్మొద్దని, కళ్ళ ముందు కనబడే అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం ప్రజా ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఎండ పల్లి మండలంలోని సూరారం, గొడిసెల పేట గ్రామాలలో మంత్రి పర్యటన కు రాగా మహిళలు మంగళ హారతులతో, బతుకమ్మలతో డప్పు చప్పుళ్ళ తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నేతలు 70 ఏళ్లుగా మాయ మాటలు చెప్పారే తప్పా అభివృద్ధి శూన్యమని అన్నారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలు ఇస్తూ మోస గించడమే వారి లక్ష్యమన్నారు, గత పాలకులు షూరిటీ ఉన్న వారికే ప్రభుత్వ రుణాలు అందించే వారని,అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందిస్తున్నామని. ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా సీఎం కేసీఆర్ పథకాల రూప కల్పన చేశారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో



ప్రజలంతా కేసీఆర్ కు బాసటగా నిలిచారని రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకం అమలు

మిగతా 2లో..

# కాం(గెస్ బూటకపు హామీలను ప్రజలు నమ్మొద్దు

మొదటి పేజీ తరువాయి..

చేశారని ,ఈ పథకంలో ఇప్పటికే 40 వేల మంది దళితులు ఆర్థికాభివృద్ధి చేకూరుతుందన్నారు. రాబోయే తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని దళితులందిరికి ప్రయోజనం అందుతుందని, ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోయి తమ స్వలాభం కోసం లేని పోని..పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.దళితబంధు అనేది ప్రతీ దళిత కుటుంబానికీ అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.దళితబంధు ఒక గొప్ప కార్యక్రమమని.. ఎన్నికల కోసం అమలు చేస్తున్న పథకం కాదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గానికి 110 కోట్లు ఖర్చు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇళ్లు లేని వారి కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు కట్టిస్తున్నామని అన్నారు. ప్రజలను తప్పు దోవ పట్టించాలనుకుంటే అది ఎవరి వల్ల కాదన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్, నీళ్లు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. గ్రామాల్లో పెన్షన్లు, మౌళిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు.కాంగ్రెస్ నేతలు కేవలం పదవులకోసం పాకులాడుతున్నారు తప్ప ప్రజా క్షేమాన్ని కాదన్నారు. 50 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని మంత్రి సూటిగా ప్రశ్నించారు.వాస్తవాలు చెప్పే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని, అన్నారు. ఆనంతరం గొడిసేల పేట గ్రామంలో ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి, ఎంపిపి కూనమల్ల లక్ష్మి, పాలకుర్తి ఎంపిపి వ్యాల్ల అనసూయ రాం రెడ్డి, చుంచు మల్లేశం, బోల్లం మల్లేశం, మండల బీఆర్ఎస్ అద్యక్షుడు సింహచలం జగన్, రామగిరి మల్లేష్,గంధం భాస్కర్, గంగుల అశోక్, గంగుల పద్మ, ముస్కు కవితా దేవేందర్ రెడ్డి, పడిదం వెంకటేష్,కుశన పెల్లి రవి, రామిల్ల లక్ష్మన్, ఉప్పు రాజయ్య పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపతి మండపాలను సందర్శించిన హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్



కరీంనగర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః వినాయక చవితి నవరాత్రోత్సవాల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ప్రముఖ న్యాయవాది, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యానగర్ గణేష్ మండపం వద్ద నిర్వహించిన పల్లకీ సేవలో పాల్గొన్నారు. అనంతరం భగత్ నగర్ లోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపాన్ని సందర్శించి పూజలో పాల్గొన్నారు. మంకమ్మ తోటలోని శివాజీ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని గణపతి నవరాత్రుల విశిష్టతను, హిందూ సమాజానికి ఎంతో ముఖ్యమైన గణేష్ పండుగ గురించి వివరించారు. ఈ సందర్భంగా శివాజీ యువసేన సభ్యులందరూ కాషాయపు దుస్తులు వేసుకొని స్వామివారి పాటలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని నాయకులు మృత్యుంజయ్ ,హేమంత్ ,ఆదర్శ్ ,రాఘవ, సాయి పవన్, హృతిక్, మర్రి రాజేష్, మర్రి జనార్ధన్, శ్రీరామ్ రెడ్డి, రాకేష్ రెడ్డి, సందీప్, నిఖిల్, నిఖిల్ బానోత్, యశ్వంత్, గణేష్, రేవంత్, విరాజ్, వేణు కుమార్, రిత్విక్, బిక్కు, భాను ప్రసాద్, రిషికేష్, శ్రీకర్, శివరాజ్, హరింద్ర, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏరాట్లను పరిశీలించిన నరేందర్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా బుధవారం జరుగనున్న నిమజ్జన ఏర్పాట్లను నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం నిర్వహించనున్న చింతకుంట కెనాల్, కొత్తపల్లి,చెరువు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లు నత్త నడకన సాగుతున్నాయని, ఇంతవరకు క్రేన్లు రాలేదని విగ్రహాల సంఖ్య పెరిగినందున క్రేన్ల సంఖ్య పెంచాలన్నారు. దారి పొడుగునా మంచి నీళ్ళ స్టాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రవణ్ నాయక్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, నాయకులు కంకణాల అనిల్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పోరండ్ల రమేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి, పెద్దిగారి తిరుపతి, జిలకర రమేష్, మహమ్మద్ భారీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ధర్నా




నస్పూర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఐఎఫ్టీయు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీ.వో నంబర్ 60 ని అమలు చేసి రాష్ట్రంలో ఉన్న ఔట్సోర్సింగ్ కార్మికులకు. 2021 జులై 1వ తేదీ నుంచి 30% వేతనాలు చెల్లిస్తూ, సింగరేణిలో పనిచేసే ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయడం లేదన్నారు. జెబిసిసిఐ లో అగ్రిమెంట్ అయిన హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ, సింగరేణి పరిశ్రమను ఒక ఎటిఎంల వాడుకుంటుందన్నారు. సంస్థలో వచ్చిన లాభాలను కూడా కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించడం లేదని, ప్రమాదవశాత్తు కాంట్రాక్ట్ కార్మికుడి చనిపోతే ఆ కార్మికుని కుటుంబానికి కోల్ లిండియాలో 10వ అగ్రిమెంట్ ప్రకారంగా 15 లక్షల రూపాయలు చెల్లిస్తున్నారని, కానీ సింగరేణి యాజమాన్యం ప్రమాదవశాత్తు కాంట్రాక్టు కార్మికుడు చనిపోతే యూనియన్ నాయకులు ఆందోళన చేస్తే తప్ప ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించాలని అప్పటివరకు కనీసం జీవో నంబర్ 6 అమలు చేయాలని, హైపర్ కమిటీ వేతనాలు సింగరేణిలోని అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మానందం, యాదగిరి, ఏం శంకర్, బి అప్పారావు, ఎం కిరణ్, ఈశ్వర్ రావు, తిరుపతి, గురువులు, రాజన్న, బాపు, సురేష్, అప్పలరాజు, బక్కయ్య, రాజేందర్, రమేష్, కనుకయ్య, కొమురయ్య, పద్మ, సరోజన, రమ, హంస, మేరీ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చైతన్యానికి, పోరాటానికి చాకలి ఐలమ్మ ప్రతీక

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు శంకరయ్య, ఆర్డీఓలు, ఆనంద్ కుమార్, మధు సూదన్ జిల్లా రజక సంఘాల నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆ కాలంలోనే, హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఆమె స్ఫూర్తి తెలంగాణ సాధనతో పాటు అనంతరం ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉందని తెలిపారు. బిసి, ఎంబిసి మహిళల సంక్షేమం కోసం తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని కెసిఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని చెప్పారు. దేశంలో మరెక్కడాలేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు, బిసి, ఎంబిసిల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని చెప్పారు. సబ్బండ కులాల జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మకంగా అభివృద్ధి పరుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, రజక సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ దేవాలయంలో మహా అన్నదానం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అలుగునూర్ 8వ డివిజన్లోశ్రీరామసాయి పంచముఖ హనుమాన్ దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాప శ్రీనివాసరెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతర కళ్యాణ్ చంద్ర, ఆలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



చిగురుమామిడి, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందిన గొట్టిపర్తి బొందయ్య గౌడ్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిఆర్ఎస్ కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్యలు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి, స్థానిక ఎంపిటిసి సభ్యులు మేడబోయిన తిరుపతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజీ కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము కొమురయ్య,సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కక్కెర్ల అంజయ్య, మాజీ ఎంపిటిసి కాషవేణి నర్సయ్య, మాజీ ఆలయ చైర్మన్ తాళ్లపెల్లి చిన్న రాజయ్య,మాజీ ఆలయ చైర్మన్ తాళ్లపెల్లి సంపత్,నాయకులు నిజానం శ్రీనివాస్, తాళ్లపెల్లి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ నిర్ణయం సరైందే..

## కెసిఆర్‌కు రబ్బరు స్టాంపుగా వ్యవహరిస్తే సరైనట్టా..?

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సంజయ్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణ పేర్లను ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను గవర్నర్ తమిళ సై తిరస్కరించడం ముమ్మాటికీ సరైన నిర్ణయమే అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తన విచక్షణాధికారులను ఉపయోగించి గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గవర్నర్‌ను కెసిఆర్ ప్రభుత్వం రబ్బర్ స్టాంప్‌గా ఉండాలని భావిస్తోందన్నారు. వాళ్లు పంపిన ఫైళ్లను పరిశీలించకుండానే ఆమోదించి సంతకాలు చేయాలన్న ఆలోచనలోనే వారున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి గవర్నర్ రబ్బరు స్టాంపుగా ఉంటే సరైనట్టా..? లోపాలను ఎత్తి చూపితే గవర్నర్‌కు దురుద్దేశాలు అంటగడుతారా..? అని బండి ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా నియమితులైన గవర్నర్‌పై ప్రజాప్రతినిధులు అనవసరంగా విమర్శలకు పాల్పడడం సరైంది కాదని హితవు పలికారు.

# గ్రూప్స్ రాసిన ఎస్సీ, ఎస్టీలకు

# రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

## డిహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): టిఎస్పీఎస్సీ నిర్వహించిన వివిధ గ్రూప్‌ల పరీక్షలు రాసిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున చెల్లించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక కష్టాలకు ఓ ర్చుకొని కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చదివి, గ్రూప్ పరీక్షలు రాస్తే లీకేజీల మూలంగా అవి రద్దు కావడంతో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు రోడ్డును పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అప్పులు చేసి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ఎడాది 2 లక్షల 85వేల మంది గ్రూప్స్ రాసినట్లు, ఈ సంవత్సరంలో రెండు లక్షల 33వేల మంది గ్రూప్ రాశారని, అవి రద్దు కావడంతో వారు అనేక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఈ అసమర్ధ ప్రభుత్వం మూలంగా లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. టిఎస్పీఎస్సీలో లీకులకు కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. పేపర్ లీకులకు ఎవరికి సంబంధాలు ఉన్నాయో వెంటనే సిఐడి చేత విచారణ చేయించి, అరెస్టు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులని ఆదుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి, జిల్లా అధ్యక్షులు గంగిపల్లి శంకర్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద సుదర్శన్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మొగురం రమేష్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు తలారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సాధారణ సమావేశం



రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 26 (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన మంగళవారం రోజు కౌన్సిల్ సాధారణ సమావేశము నిర్వహించారు.ఈ సమావేశమంలో 8 అంశములు ఎజెండాను మేనేజర్ నాగరాజు కౌన్సిల్ సభ్యులకు చదివి వివరించగా చైర్ పర్సన్ 2 అంశాలను టేబుల్ ఎజెండాగా ప్రవేశపెట్టారు. మొత్తం 10 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలోకమీషనర్ వెంకటనారాయణ,వైస్ చైర్ పర్సన్ ఎర్రం విద్యా సాగర్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ ను పరిశీలించిన దక్షిణమధ్య రైల్వే అధికారులు




సిర్పూర్ (టి)సెప్టెంబర్26( మనం న్యూస్): సిర్పూర్ టి మండల కేంద్రంలోని సిర్పూర్ టి రైల్వే స్టేషన్ ను మంగళవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డిఆర్ఎం భర్తేష్ కుమార్ జైన్ మరియు కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సిఆర్ఎస్) అధికారి ప్రాంజీవ్ సక్సేనా పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన సిర్పూర్ టీ రైల్వే స్టేషన్ ను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మాకిడి నుండి కాగజ్‌నగర్ వరకు నిర్మించిన మూడవ రైల్వే లైనును పరిశీలించారు. అనంతరం మూడవ రైల్వే లైన్ పరిశీలనలో భాగంగా అదే ట్రాక్ పై ట్రాలీ సహాయంతో డిఆర్ఎం, సి ఆర్ ఎస్ లు సిర్పూర్ నుండి కాగజ్నగర్ వరకు ప్రయాణిస్తూ మూడవ రైల్వే లైను పరిశీలించారు. మూడు నాలుగు రోజులు మూడవ లైనుపై రైలు స్పీడు టెస్టు పరిశీలించిన అనంతరం మూడవ లైను అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో పలు రైళ్ల నిలుపుదలకు వినతిపత్రం సిర్పూర్ రైల్వే స్టేషన్లో పలు రైలు నిలుపుదలకు సిర్పూర్ టి మండల అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం డిఆర్ఎం బికే జైన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం చిట్టచివరి రైల్వే స్టేషన్ సిర్పూర్ టి ఉండడంతో హైదరాబాద్కు వెళ్లేందుకు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్, భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ మరియు మహారాష్ట్రకు వెళ్లేందుకు కూడా పలు రైలులను నిలుపుదల చేయాలని కోరారు. స్పందించిన డి ఆర్ ఎం తన వంతూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



సిర్పూర్ (టి)సెప్టెంబర్26( మనం న్యూస్): సిర్పూర్ టి మండల రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎస్ఐ రమేష్, మండల కో ఆప్షన్ మెంబర్ ఖిజర్ హుస్సేన్, రజక సంఘం నాయకుడు చంద్రగిరి తులసీదాస్ మరియు నాయకులు ,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద కార్యక్రమాలు

సిర్పూర్ (టి) సెప్టెంబర్26( మనం న్యూస్): మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగాయి. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ గణేష్ మండలి, శివాలయం, రైల్వే కాలనీలోని కోదండ రామాలయంలో నిర్వాహకులు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాపర్తి శ్రీకాంత్, మల్కరి ప్రసాద్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## సఖ్యత కేంద్రాన్ని సందర్శించిన ఎస్ఐ రాజశేఖర్



రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 26 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణం సూపర్ బజార్ లో గలసఖ్యత కేంద్రాన్ని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గృహహింస నిరోధంపై అవగాహన కల్పించాలని సఖ్యత కుటుంబ సలహా కేంద్రం నిర్వాహకులకు సూచించారు. బాల్య వివాహాలు,ఫోక్సో, వరకట్న వేధింపులు, మారక ద్రవ్యాలు తదితర అంశాలపై వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సఖ్యత నిర్వాహకులు అడ్వకేట్ ఫ్యామిలీ కౌన్సిలర్,ఆర్బిట్రేటర్ మోతె రాజలింగు,మేనేజర్ కొండ శ్రీనివాస్,కోఆర్డినేటర్ కలవల సతీష్ కుమార్,సభ్యులు న్యాయవాది ముల్కల కనకయ్య,ఏల్పుల వెంకటస్వామి,దుర్గం వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందజేత



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 26( మనంన్యూస్): జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్లకొండ మల్లయ్య గౌడ్ కుటుంబానికి పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె సుజాత ప్రభాకర్ గౌడ్ రూ 5వేల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ గౌడ్, గిరవేన రాజయ్య ,తాటిగంటి వీరస్వామి, గిరవేన బుచ్చయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు



వీణవంక –సెప్టెంబర్26(మనం న్యూస్): మండలంలోని హిమత్‌నగర్ గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా శివాజీకాలనీలో మంగళ వారం నవరాత్రుల్లో తొమ్మిదవ రోజు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల అనిల్, దొండపాటి సదాశివరెడ్డి, మారం మల్లారెడ్డి,మోర్తాల రఘువరణ్, భగవాన్‌రెడ్డి, రాజు,రమేష్, కోటేష్,లింగారావు తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికారులు నిద్రనుండి లేవండి

## ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?

## రోడ్లపై కానరాని స్పీడ్‌బ్రేకర్లు

వీణవంక–సెప్టెంబర్ 26( మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లిగ్రామం నుండి వల్భాపూర్ వరకు వెళ్లే ప్రధానరహదారిపై ఎక్కడ స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని మండలంలోని కిష్టంపేట గ్రామవాసి తీగల సంపత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకేంద్రానికి వెళ్లే ఈ ప్రధానరహదారిపై నిత్యం లారీలు, బస్సులు,ద్విచక్రవాహనాలు వందల సంఖ్యలో రవాణా ఉంటుందని, కొందరు మితిమీరివేగంతో వెళ్లడం వల్ల రోడ్డుపైకి రావాలంటే పిల్లలు, పెద్దలు జంకుతున్నారని ,ఈ ప్రాతంగుండా కళాశాలలు,పాఠశాలలకు వెళ్లే విధ్యార్థులు ,వ్యవసాయ పనులకు వెళ్లేవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల ఈ రోడ్డు పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రవాణాశాఖ వారు చాలాన్లు పేరిట కోట్లాదిరూపాయలు ప్రజల నుండి వసూలు చేస్తున్నారు కానీ ప్రజల భద్రతను మాత్రం పట్టించుకోవడం మరిచిపోయారని అన్నారు. ఇప్పటికైనా రోడ్లు అండ్ భవనాలశాఖ అధికారులు నిద్రనుండి మేల్కొని రోడ్లపైన స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.




# రాజకీయ జోక్యంతో సంస్థ మనుగడ కష్టం

నస్పూర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు యాజమాన్యం ప్రయత్నాలు చేస్తుందని ఏఐటియుసి నాయకులు తెలిపారు. మంగళవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే సింగరేణిలో రాజకీయ జోక్యంతో సంస్థ మనుగడ కష్టంగా ఉందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం చెప్పినట్లు వ్యవహరిస్తే అసలు సింగరేణి మనుగడే ఉండదన్నారు. గుర్తింపు కాలం టీబీజీకేఎస్ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, వారి కాలంలో కార్మికుల కోసం చేసుకున్న ఒక్క అగ్రిమెంట్ ఉన్న చూపాలన్నారు. టీబీజీకేఎస్ కార్మికుల కోసం పోరాటం లేదు, సాధించింది ఏదీ లేదు, మేనేజ్మెంట్ ను అడిగే పరిస్థితి కూడా లేదన్నారు. కార్మిక సమస్యలపై అసలు టీబీజీకేఎస్ లీడర్లకు అవగాహన లేదన్నారు. ఒక్క రోజు ఉన్న ఉద్యోగం ఇప్పిస్తామన్న టీబీజీకేఎస్ యూనియన్ సంవత్సరం ఉన్న వారికి అవకాశం కల్పించాలన్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం షెడ్యూల్ ప్రకటించి తక్షణమే ఎన్నికల నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, స్థానిక లీడర్లు సమ్మయ్య, బాజిసైదా, కిషన్ రావు, అకుల లక్ష్మణ్, సదానందం, రమేష్, రాజయ్య, అఫ్రోజ్ ఖాన్, సందిప్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వినాయక మండపానికి

## రూ. 5వేలు అందజేసిన పాడి శాలినీరెడ్డి



ఇల్లందకుంట మనం న్యూస్: మండలంలోని గ్రామాలలో గణపతి నవరాత్రు ల సందర్భంగా ఏర్పాటు చేసుకున్న వినాయక మంటపాలను రాష్ట్రప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పాడికౌశిక్‌రెడ్డి సతీమణి పాడి శాలినిరెడ్డి సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి మంటపానికి 5000 రూపాయలు చెల్లించారు. గ్రామాలలో ప్రజలు బిఆర్ఎస్ శ్రేణులు వినాయక మంటపాల వద్ద ఘనస్వాగతం పలికారు. మల్యాల మంటపం వద్ద వైస్ ఎంపీపీ ఆరెల్లి జోష్నా శ్రీనివాస్ శాలినిరెడ్డికి శాలువాతో సత్కరించారు. ఆమె బిజెపి పార్టీ అయినందున శాలువాతో సత్కరించడం కొత్తగా ప్రజలు విస్మయానికి లోనయ్యారు. ఏం జరుగుతుందని చర్చ మొదలైంది. ఏది ఏమైనా వినాయకుని మంటపాల వద్ద రెండు పార్టీల నాయకులు చందాలు ఇవ్వడం పట్ల ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం తమ యొక్క చందాను ఇస్తారా అని చర్చ కొనసాగుతుంది. భగవంతుని అనుగ్రహం అందరికీ కలగాలని కోరుకుంటున్నారు. తన వెంట మండల ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు మొగిలి,మట్ట రజిత వాసుదేవ రెడ్డి, కలాల రాజిరెడ్డి, రఫీఖాన్, వెంకటస్వామి, అరుణ సదానందం, ఆదిలక్ష్మి తిరుపతిరెడ్డి, మల్లయ్య ,సరోజన నాగయ్య,మాదాసు వనమాల, ఎంపీటీసీలు దరువుల రామ,ఎక్కటి సంజీవరెడ్డి,దంసాని విజయకుమార్, మోటపోతుల ఐలయ్య, తెడ్ల ఓదెలు, చిన్నరాయుడు, గ్రామ ఉపసర్పంచులు,మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు

## రూ 5వేల విరాళం అందించిన కౌశిక్ రెడ్డి



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 26( మనంన్యూస్ ): జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి విలాసాగర్ గ్రామాలలో పలు 'వినాయక మండపాలను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఎంపీపీ దొడ్డె మమతా ప్రసాద్ మండపాలను సందర్శించి వినాయక మండపాలకు రూ5వేలు వినాయక మండపాల నిర్వాహకులకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపల్లి గ్రామ సర్పంచ్ కనపర్తి వంశీధర్ రావు, విలాసాగర్ సర్పంచ్ పింగిలి రమాదేవి రమేష్, బిఆర్ఎస్ నాయకులు కనపర్తి లింగారావు, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో అన్నదానం



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్ ): పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ విద్యార్థుల్లో భారతీయ పండుగలు, సంప్రదాయాలపై అవగాహన కోసం కళాశాల ఆవరణలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పూజలు, ఇతర కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా విద్యార్థులలో ప్రకృతి పరిరక్షణతో పాటు సామాజిక అవగాహన కల్పించడానికే మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులతో తయారు చేయించడం మరువలేనిదన్నారు.అదే విధంగా సామాజిక సేవలో కళాశాల విద్యార్థులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని వివరించారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పోడేటి

## వెంకగౌడ్ ట్రస్ట్ ఉచిత ఇన్సూరెన్స్



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 26(మనం న్యూస్ ): మున్సిపాలిటీ కార్యాల యంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ తమ ట్రస్ట్ తరపున ఉచిత ఇన్సూరెన్స్ ను అందిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో స్వచ్ఛత లీగ్ 2.0 క్యాంప్ ను ఏర్పాటు చేయగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. లైన్ డిపార్ట్మెంట్ సహకారముతో చేయాల్సిన ఇన్సూరెన్స్ ను గురించి కార్మికులకు వివరించి ఈ ఇన్సూరెన్స్ ను అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ స్కీం ప్రీమియం నకు సంబంధించి 86 మంది కార్మికుల యొక్క అయ్యే ఖర్చు రూ. 38 వేలను లను పోడేటి వెంక గౌడ్ ట్రస్ట్ నుంచి చెల్లించనున్నట్లు వైస్ చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్లేడ రాజశేఖర్, మెప్మా అధికారి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల ఆకాంక్ష...

# ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్

### కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై శాశ్వతంగా కాషాయ జెండా ఎగరాలి

### బెంగళూర్ ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్



కరీంనగర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః దేశంలో ముచ్చటగా మూడోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రానుందని, 'ఏక్ బార్ బిజెపి సర్కార్' రావాలనే ఆకాంక్ష దేశ ప్రజలందరిలోఉందని కరీంనగర్, ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల కో-ఆర్డినేటర్ , బెంగుళూర్ ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై శాశ్వతంగా కాషాయ జెండా ఎగరవేయడానికి బిజెపి శ్రేణులంతా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ తీగల గుట్టపల్లి లోని రంగినేని ఫంక్షన్ హాల్ లో పార్లమెంటు నియోజకవర్గ సంస్థాగత సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేశవ్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారం చేపట్టి, దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళుతున్న బిజెపి మోడీ ప్రభుత్వం విధానాలు, పాలనపై ప్రజలంతా పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వమే దేశ భవిష్యత్తుకు రక్ష అనే భావనతో ప్రజానికం ఉన్నారన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత చూరగోనే విధంగా, ప్రతి ఇంటికి మోడీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అంశాలు చేరే విధంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బలమైన శక్తిగా బిజెపిని తీర్చిదిద్దాలని, కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై శాశ్వతంగా కాషాయ జెండా ఎగరవేయడానికి ప్రణాళికతో ముందుకు కొనసాగాలన్నారు. అనంతరం కరీంనగర్ పార్లమెంట్ సంస్థాగత సమీక్ష సమావేశంలో పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. చేపట్టాల్సిన కార్యక్రమాలపై, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనుసరించాల్సిన తీరుపై ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ ఈ సందర్భంగా బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ డి శంకర్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మీసాల చంద్రయ్య, సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి గంగాడి మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు, శివరామకృష్ణ,కటంగూరి అనిల్ రెడ్డి,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,ఆడెపు రవిందర్,బంగారి రాజేంద్ర ప్రసాద్, పుల్లెల పవన్ కుమార్,బాస సత్యనారాయణ రావు, కరీంనగర్ పార్లమెంట్ జిల్లా పదాదికారులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల ఇన్చార్జీలు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.




## విద్యార్థి ఉన్నత వ్యక్తిత్వ వికాసమే లక్ష్యం

### ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఓజా



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్ ): విద్యార్థుల ఉన్నత వ్యక్తిత్వ వికాసమే ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల లక్ష్యమని ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సర విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో అంకితభావం,అర్హతలు, అనుభవం కలిగిన అధ్యాపకులతో బోధనను అందిస్తున్నమన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి హాస్టల్ వసతితో కూడిన అన్ని రకాల సదుపాయాలు ఉన్నట్లు వివరించారు. విద్యార్థులకు కరియర్ గైడెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ కళాశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత వ్యక్తిత్వం గల మంచి పౌరులుగా రాణించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యావంతులను తయారు చేయడమే తమ లక్ష్యమని వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అంతకుముందు పలువురు అధ్యాపకులు కళాశాలలో ఉన్నటువంటి పలు రకాల సౌకర్యాలు, సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మదినా మజీద్‌లో తెలుగు తమ్ముళ్ల ప్రార్థనలు



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు కేసు నుంచి త్వరగా విముక్తి కలగి, ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సిరిసిల్ల పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సలీం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పట్టణంలోని మదీనా మజీద్‌లో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ సైకో జగన్ ప్రభుత్వం ఇప్పటికైనా చంద్రబాబు మీద పెట్టినా అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో తగిన శాస్తి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, టిఎన్‌ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి, టిడిపి నాయకులు జెట్టి కొమురయ్య, ఇమ్రాన్ ఖాన్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఆశ వర్కర్ల ర్యాలీ



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు చేపట్టిన నిరవదిక సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్ నుండి నేతన్న చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో టెంట్ లేకుండానే ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద ఎండలోనే కూర్చొని తమ సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్ , ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు భారతి, నాయకులు మంజుల, జయశీల, రేణుక, కస్తూరి, చంద్రకళ, లావణ్య, గాయత్రి, లత, హెప్సి, రుచిత, రాణి పెద్ద సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి నెట్ బాల్, హాకీ, చెస్ ఎంపిక పోటీలు



కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెస్, హాకీ, నెట్ బాల్ ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి పి.అశోక్ మాట్లాడుతూ పిల్లల మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి, విద్యా ఉద్యోగ అవకాశాలకు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నెట్ బాల్ , హాకీ, చెస్ పోటీల్లో జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, జిల్లా క్రీడా అధికారి మీనా రెడ్డి, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలిబిన్ అహ్మద్, నెట్ బాల్ సెక్రెటరీ, మోడల్ స్కూల్ పిడి బి.తిరుపతి, పెటా అధ్యక్షుడు నరేందర్, కోచ్ హరీష్, యోగి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు అండ తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

### అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి



శంకరపట్నం, సెప్టెంబర్ 26 (మనం న్యూస్)ః తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు నిత్యం అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి తెలిపారు. శంకరపట్నం మండలం తాడికల్ ప్రాథమిక సహకార సంఘం సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా వార్షిక బడ్జెట్ ప్రణాళికను తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి కొరిమి వేణుమాధవ్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కొరకు నిరంతరం తాడికల్ వ్యవసాయ సహకార సంఘం ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. రైతుల విషయంలో తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకొని పరిష్కరించేందుకు పాలకవర్గం సభ్యులు వెన్నంటి ప్రోత్సహిస్తారని తెలిపారు. తాడికల్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గ్రామాల్లోని రైతులు కొనుగోళ్ల విషయంలో మిల్లర్ల దగ్గర మోసపోవద్దని అన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు తాడికల్ ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు హనుమంతరావు,కలకుంట్ల సత్యనారాయణ రావు, తిరుపతి సమ్మయ్య, బాకరపు రవి, వెంగల ప్రవీణ్, మాచర్ల పద్మ, తాండ్ర స్వరూప , దొంగల రాములు, కార్యదర్శి కోర్మి వేణు మాధవ్, స్టాఫ్ అసిస్టెంట్ పోలు వీరస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ బొమ్మదేని సతీష్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- జూబ్లీ నగర్‌లో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి మంత్రి గంగుల
- రేకొండలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహావిష్కరణ



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిజాంకు వ్యతిరేకంగా బందూకును చేతబట్టి యుద్ధం ప్రకటించిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, పట్టణాలు, గ్రామాల్లో నిర్వహించిన వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు పాల్గొని ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాట ం, ఆమె చూపించిన తెగువను స్మరించుకున్నారు.

**కరీంనగర్‌లో...** కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీ నగర్‌లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పాలకులు వీరుల చరిత్ర కనుమరుగు చేశారని..కానీ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ బలహీన వర్గాల వీరుల చరిత్ర తెలిసేలా పాఠ్య పుస్తకాలలో పెట్టడంతో పాటు చాకలి ఐలమ్మ జయంతి అధికారికంగా జరపాలని నిర్ణయించడం వారికి ఇచ్చిన విలువన్నారు. సమైక్య పాలనలో వీరుల చరిత్ర తెలిస్తే గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే వారని...ఇప్పుడు గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు వీరుల గాథలు తెలిసేలా చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు,బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చిగురుమామిడిలో...** మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 128వ జయంతి వేడుకలను చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు



గూడెం లక్ష్మి, ఉప సర్పంచ్ తోట సతీష్, బీసీ సంఘం నాయకులు చెల్పూరి విష్ణుమా చారి, రజక సంఘం గ్రామ అధ్యక్షుడు కాశరాజు అనంత రాములు, వార్డు సభ్యులు నారాయణపురం సౌజన్య, పెసరు శ్రీనివాస్, బీసీ సంఘం కార్యదర్శులు ముసాపూర్ సంపత్, నిలిగొండ దశరథం, ఉల్లెంగుల శ్రీకాంత్, గూడెం రాజు, ముసాపూరి సంపత్, కుతాటి కొమురయ్య, తూర్పాటి కరుణాకర్, ఆడెపు రాజేశం, రమేష్, చిట్టెల కృష్ణ, చెరుకు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**రేకొండలో...** కరీంనగర్ జిల్లా చిగురుమాడి మండలం రేకొండ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రజిత, కొత్తూరు సంధ్య, రజక సంఘం అధ్యక్షులు దుడ్డేల సదానందం, ప్రధాన కార్యదర్శి రంగయ్య, లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మహేందర్, దుడ్డెలలింగయ్య, దుడ్డేల సమ్మయ్య,నాంపల్లి శ్రీధర్, ఉప సర్పంచ్ మోర ప్రవీణ్, చాడ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి అంజయ్య, ఎనగందుల రాజయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భోయిని అశోక్, వార్డు సభ్యులు బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, యాదవ సంఘం అధ్యక్షులు స్వామి, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,రజక సంఘ నాయకులు,ఇతర సంఘాల నాయకులు, వార్డు సభ్యులు,మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



**మంచిర్యాలలో...** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను సమీకృత జిల్లా శాఖల కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో పాటు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందన్నారు. వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, దేశ్ ముఖ్ ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమన్నారు. 1940 దశకంలో బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని, దాదాపు పది లక్షల ఎకరాల భూమిని బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, రజక సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కెటిఆర్ పర్యటనకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాలోని మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో అక్టోబర్ 1వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ తో కలిసి మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో కెటిఆర్ ప్రారంభించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపల్ పరిధిలో రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ, సమ్మక్క సారలమ్మ మహిళా భవన్, కెసిఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్, బతుకమ్మ మైదానం, అర్బన్ మిషన్ భగీరథ, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఊరు మందమర్రి ట్యాంక్ బండ్, కెసిఆర్ పార్క్ సందర్శిస్తారని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గాంధారి వనం సందర్శించి ఠాగూర్ మైదానంలో సభకు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు శుభ వార్త

### 32 శాతం లాభాల వాటా ఇవ్వాలని సిఎం కెసిఆర్ ఆదేశం

మంచిర్యాల, సెప్టెంబర్ 26 (మనం న్యూస్ ): సింగరేణి కార్మికులకు శుభ వార్త. 2022-23 వార్షిక సంవత్సరానికి గాను లాభాల వాటాను 32 శాతం సింగరేణి కార్మికులకు చెల్లించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.నర్సింగరావు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, సింగరేణి యాజమాన్యం కార్మికులకు ఈ లాభాల వాటాను త్వరగా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దాదాపు 700కోట్ల రూపాయలను కార్మికులకు పంచుతారు. అండర్ గ్రౌండ్ కార్మికులకు, ఉపరితల కార్మికులకు, డిపార్టుమెంటు కార్మికులకు, జి.ఎం. ఆఫీస్ ఉద్యోగులకు వేరు వేరు శాతాలతో వారు చేసిన ఆక్టువల్ మస్టర్స్ మీద లెక్క కట్టి ఇస్తారు. ఐతే ఈ తేదీన ఇవ్వాలి అనే స్పష్టత యాజమాన్యం నుంచి రావాలి. ఈ లాభాల వాటా చెల్లింపు పై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా ఈ నిర్ణయం పై సింగరేణి గుర్తింపు సంఘం కూడా హర్షం వ్యక్తం చేసింది. సింగరేణిలో 1999 లో సుమారు 1.16 లక్షల మంది కార్మికులు ఉండే వారు అప్పట్లో 64 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరిగేది. తమకు బోనస్ పెంచాలని 56 రోజులు సమ్మె చేసారు.దాంతో అప్పడు ఉన్న ప్రభుత్వం బోనస్ పెంచడంతో పాటు సింగరేణి యాజమాన్యం సాధించిన లాభాలపై కొంత వాటాను కూడా కార్మికులకు చెల్లించడం మొదలైంది. మొదట 10 శాతం వాటా చెల్లించిన యాజమాన్యం ఇపుడు 2022-23 వార్షిక సంవత్సరం కు గాను 32 శాతంగా చెల్లించబోతోంది. ఒకసారి గత నాలుగు సంవత్సరాల లెక్కలు చూస్తె 2017-18 లో 27 శాతంతో 324 కోట్లు, 2018-19 లో 28 శాతంతో 494 కోట్లు, 2019-20 లో కూడా 28 శాతంతో278 కోట్లు, 2020-21లో 29 శాతంతో 79 కోట్లు, 2021-22 లో 30 శాతంతో 368 కోట్ల లాభాల వాటాలను కార్మికులు అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఏడాది ఎంత శాతం అనేది నిర్ణయం తీసుకుని ప్రకటిస్తు ఉండటం ఆనవాయితీ.ఈసారి ముఖ్యమంత్రి 2 శాతం పెంచారు. అది 32 శాతం పెరగడం , 700 కోట్ల రూపాయల వరకు లాభాలు పెరగడం తో కార్మికులు భారీ అంచనాలతో ఉన్నారు. ఈ లాభాల చెల్లింపు ప్రకటన ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వెలువడగానే సింగరేణి యాజమాన్యం కూడా త్వరగానే స్పందించి కార్మికులకు పంపిణీ చేస్తున్నది. బహుశ ఈ నెల వేతనం తో కలిపి అక్టోబర్ 3 వ తేదీన ఇపుడు ఆన్ రోల్ లో ఉన్న ఉద్యోగులకు వారి బ్యాంకు ఖాతాలో జమ చేసే అవకాశాలు ఉన్నాయి . ఈ సంవత్సరం లో బొగ్గు గని కార్మికులకు విశేషం ఏమిటంటే ఆన్ రోల్ లో ఉన్నవారు 11 వేతన ఒప్పందం బకాయిలను తీసుకున్నారు. ఇపుడు లాభాల వాటాను 32 శాతం ను తీసుకోబోతున్నారు. త్వరలో దీపావళి భోనస్ కూడా ఎంత ఇస్తారు అనేది తేలిపోతుంది . ఇదిలా ఉంటె పదవీ విరమణ చేసిన మాజీ ఉద్యోగులకు మరో తేదీ నిర్ణయించి చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. ఎందుకంటే పదవీ విరమణ తర్వాత నెల వేతనం ఉండదు. వేరే ఆదాయం ఏమి ఉండదు . 11 వేతన ఒప్పందం బకాయిలు, లాభాల వాటా, దీపావళి భోనస్ లను వారికి కూడా త్వరగా యాజమాన్యం చెల్లించే ఏర్పాట్లు చేసి మానవత దృక్పథాన్ని చూపాలి మరి. ఇంతగా పెరిగిన ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో ఎవరికీ ఎంత వస్తాయన్న లెక్కలు త్వరగానే తేల్చి త్వరగా చెల్లింపులు జరపాలని మాజీ కార్మికులు కోరుతున్నారు.




# దగా చేయడమే కెసిఆర్ నైజం

### ప్రధాని పర్యటన గురించి వ్యాఖ్యానించే నైతికత బిఆర్ఎస్‌కు లేదు

### కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): ప్రజలను దగా చేస్తూ పబ్బం గడుపుకోవడమే కెసిఆర్ నైజమని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల పాలనలో ఎలాంటి హామీల ను అమలు చేయని కెసిఆర్‌కు, ఆ పార్టీ మంత్రులకు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన గురించి వ్యాఖ్యానించే కనీస నైతికత లేదన్నారు. 17 సార్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌ఇచ్చి, పరీక్షలు నిర్వహించలేని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వముందని విమర్శించారు. వచ్చే నెల 3వ తేదీన ప్రధాని నిజామాబాద్ పర్యటన సందర్భంగా బహిరంగ సభ నిర్వహించనున్న గిరిరాజ్ కళాశాల మైదానాన్ని బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కిషన్‌రెడ్డి మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటన గురించి ప్రశ్నించేందుకు కెసిఆర్ ఎవరని ప్రశ్నించారు. మొద టగా ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్రానికి ఏం చేశారో కెసిఆర్ ప్రకటించాలని సవాల్ విసిరారు. దళితున్ని ముఖ్యమంత్రిగా చేస్తానని, దళితులకు మూడె కరాల భూమి ఇస్తానని హామీనిచ్చిన కెసిఆర్ మోసం చేశారని విమర్శిం చారు. ఈ తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు తొమ్మిది లక్షల కోట్ల రూపాయల నిధులు అందించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని



నరేంద్ర మోదీతో పాటు హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డా, కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు క్షేత్రస్థాయిలో దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో రెండు రోజుల పాటు పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు 1న మహబూబ్ నగర్ పట్టణంలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్న ప్రధాని, 3వ తేదీన నిజామాబాద్ బహిరంగ సభకు హాజరుకానున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. తొలిరోజు పాలమూరు బహిరంగ సభలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అక్టోబరు 3వ తేదీన ఇందూరు పట్టణంలో బిజెపి బహిరంగ సభలో నరేంద్ర మోదీ పాల్గొని దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరు వేల కోట్ల రూపాయల విలువైన ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ ను వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ సభను విజయవంతం చేసేలా జన సమీకరణ సహా ఇతర విషయాలపై పార్టీ నాయకులు, భారత ప్రభుత్వ అధికారులతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ నుంచి మొదలు ఆదిలాబాద్ వరకు భారతీయ జనతా పార్టీ బలోపేతమైందని, ఖమ్మం జిల్లాలో కూడా పెద్దఎత్తున మార్పులు వస్తున్నాయన్నారు. గిరిజనులతో పాటు స్థానిక ప్రజలు బిజెపిని ఆదరించి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.



### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



బోధన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): దొరతనానికి చరమగీతం పాడి, దేశ్ ముఖ్ లు, దొరల ఆగడాలకు ఎదురొడ్డి, తెలంగాణ రైతాంగ పోరాటంలో వెన్నుచూపని ధీరవనిత చాకలి ఐలమ్మ128వ జయంతి వేడుకలను రజక సంఘం, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు ధూప్ సింగ్, శివాలయం చైర్మన్ బీర్కూర్ బుజ్జి, నాయకులు నక్క లింగారెడ్డి, విడిసి కోశాధికారి కొండ్ర వెంకట్, రజక నాయకులు వినోద్, లక్ష్మణ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 30 వరకు డ్రైవింగ్ లైసెన్స్ మేళా

బోధన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): ఈ నెల 10వ తేదీ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రారంభించిన ఉచిత మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ మేళాను మరికొన్ని రోజులు కొనసాగించాలని నియోజకవర్గ ప్రజల నుండి వస్తున్న అభ్యర్థన మేరకు పొడిగించినట్లు తెలిపారు. నియోజకవర్గ యువతి యువకులు ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మెగా మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### హిందూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



ఆర్మూర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణం కోటార్మూర్‌లో వినాయ మండపం వద్ద హిందూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పైడి సుచరిత రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో సుచరిత రెడ్డి పాల్గొని గణనాథునికి పూజలు చేశారు.

### రజాకర్ సినిమా డైరెక్టర్ ను అభినందించిన శివసేన నాయకులు



బోధన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన ఎలా సాగిందో కళ్లకు కట్టినట్లు చూపించిన సినిమా రజాకర్ అని శివసేన నాయకులు అన్నారు. మంగళవారం రజాకర్ సినిమా డైరెక్టర్ యాట సత్యనారాయణను గచ్చిబౌలిలో గల ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామ్ నిరంకుశ పాలను కళ్లను కట్టినట్టు చూపించిన డైరెక్టర్ ధైర్య సాహసాలను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఇలాంటి డైరెక్టర్లకు శివసేన ఎప్పుడు అండగా ఉంటుందని ఇలాంటి సినిమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివసేన రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి కిషన్, విస్లావత్ శీను నాయక్, బాలా గౌడ్, రమేష్ పాల్గొన్నారు.



### దళిత యువతిపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

బోధన్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): జక్రాన్ పల్లిలో దళిత యువతిని ప్రేమ పేరుతో మోసంచేసి, వంచించి హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఘటనకు నిరసనగా మంగళవారం బోధన్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి గారి భూమయ్య మాదిగ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా జక్రాంపల్లి గ్రామంలో దళిత మాదిగ యువతిని ప్రేమ పేరుతో మోసం చేసి అవమానించి,హత్యయత్నానికి పాల్పడిన మైనార్టీ వర్గాని కి చెందిన కొంతమంది యువకులను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించరు.తేజశ్రీ ప్రస్తుతం నిజామాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకొని బాధితరాలికి ,వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి గారి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి మాదిగ, బోధన్ పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బయ్య మాదిగ, రెడ్డి వెంకటేష్ మాదిగ, దగుల శ్రీకాంత్ మాదిగ, దుబ్బల సాయిలు మాదిగ, సందీప్, గంగాధర్ సురేష్ ,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన యువకులకు ఘన సన్మానం



ఆర్మూర్, సెప్టెంబర్ 26 (మనం న్యూస్): మండలానికి చెందిన పోడెండ్ల రంజిత్, తోయేటి గోపాల్‌లకు క్రీడా కోటాలో ఆర్మీ (అగ్నిపథ్)లో ఉద్యోగాలు లభించాయి. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విజయ హై స్కూల్ లో హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి పింజ సురేందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కోశాధికారి ఎం . రాజేందర్, బాల్ బాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, హాకీ సంఘ బాధ్యులు డి.చిన్నయ్య, సంతోష్ ఠాకూర్, సడక్ నాగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, ధర్మలు పాల్గొన్నారు.